# తెలంగాణ వెనుకబాటుకు కాంగ్రెస్సే కారణం

- ఎంపీ బడుగుల లింగయ్య, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నకిరేకల్ : గొరెంకలపల్లి ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పక్కన ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

నకిరేకల్, నవంబర్ 26 : తెలంగాణ వెనుకబాటుకు కారణం కాంగ్రెస్ పార్టీనేనని, సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డులతో పాటు మండలంలోని గోరెంకలపల్లి, మంగళపల్లి, తాటికల్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పదేండ్లలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ, 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. చిరుమర్తి లింగ య్యా మాట్లాడుతూ తనను మూడోసారి గెలిపిస్తే ఇక్కడి ప్రజల మధ్యే ఉంటానని, ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, చింతల సోమన్న, నలగాటి ప్రసన్న రాజ్, సందినేని వెంకటేశ్వర్‌రావు, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గొర్ల సరిత వీరయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మంగళపల్లి సర్పంచి ప్రగడపు నవీన్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు, పట్టణాధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి, సీనియర్ నాయకులు తక్కెళ్లపల్లి ప్రభాకర్‌రావు, సోమ యాదగిరి, గోరెంకలపల్లి సర్పంచి చెట్టిపల్లి జానయ్య, గ్రామశాఖ అధ్యక్షులు చెనగాని జానయ్య, ముచ్చపోతుల నాగయ్య పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : నక్కలపల్లిలో ప్రచారానికి హాజరైన జనం

### అభివృద్ధే బీఆర్ఎస్ ప్రభుత్వ ఎజెండా

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డితో కలిసి ప్రచారం

నార్కట్‌పల్లి, నవంబర్ 26 : రాష్ట్ర అభివృద్ధే బీఆర్ఎస్ ఎజెండా అని, మూడోసారి సీఎంగా కేసీఆర్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని నక్కలపల్లి గ్రామంలో ఆదివారం ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు ముందుగా ఇద్దరిని సన్మానించారు. డప్పు చప్పుళ్లతో కోలాటాల నడుమ ఇంటింటికి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహర్నిశలు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారానని స్పష్టం చేశారు. ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్ట్ సీఎం కేసీఆర్ చొరవతోనే పూర్తి చేశానన్నారు. కారు గుర్తుపై ఓటేసి తనకు మరో అవకాశం కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, సర్పంచ్ ఈద మాధవి నర్సింహ, ఎంపీటీసీ కనుకు అంజయ్య, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిక

కట్టంగూర్: కట్టంగూర్, అయిటిపాముల గ్రామాలకు చెందిన 100 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా లు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టోను ప్రజలందరు ఆదరిస్తున్నారని, మోసపూరిత హామీలతో వస్తున్న కాంగ్రెస్ పార్టీని తరలిమికొట్టాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, జడ్పీటీసీ తరాల బలరాములు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, నాయకులు మేకల రమేష్, అంతటి శ్రీనివాస్, పెద్ది బాలనర్సయ్య, బొల్లెద్దు యాదయ్య, నోముల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నల్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు నల్ల మల్లేశం, నల్లరమేశ్, నల్ల శ్రీనివాస్ మరో 50మంది బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, నకిరేకల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు గర్దాసు విక్రం, మంటి లింగస్వామి, నల్ల భాస్కర్, పరశురాములు, రమేశ్, పుట్టల సాయికుమార్ ఉన్నారు.

నార్కట్‌పల్లి :మండలంలోని ఎల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన గొల్లకురుమల సంఘానికి చెందిన 20 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



రామన్నపేట : విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

## బీఆర్ఎస్‌దే ప్రభంజనం : ఎంపీ బడుగుల లింగయ్య

రామన్నపేట/ కట్టంగూర్, నవంబర్ 26 : రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభంజనం వీస్తున్నదని రాజ్యసభ్య సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. రామన్నపేట, కట్టంగూర్‌లలో బీఆర్ఎస్ కార్యాలయాల్లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పది రోజులుగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ పర్యటనల తరువాత ప్రజల్లో బీఆర్ఎస్‌కు అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. మారుమూల గ్రామాల్లో కూడా పేద ప్రజలు బీఆర్ఎస్ గెలిపించుకోవాలనే ఆలోచనలో ఉన్నారని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్న సౌమ్యుడు చిరుమర్తి లింగయ్య కార్తు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారితో గెలిపించాలని కోరారు. చిరుమర్తి గెలుపుతో అభివృద్ధి సాధ్యమన్నారు. సమావేశంలో సర్పంచులు ఎడ్ల మహేందర్‌రెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, అంతటి పద్మా రమేశ్, బొక్క కృష్ణవేణీపురుషోత్తంరెడ్డి, మండల ప్రధానకార్యదర్శి పోశబోయిన మల్లేశం, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమారమేశ్, కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఆమేర్, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడారి స్వామియాదవ్, ముక్కాంముల దుర్గయ్య, పట్టణాధ్యక్షుడు పోతరాజు సాయికుమార్, ఉపసర్పంచ్ పొడిశెట్టి కిషన్, గ్రామశాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాస్‌రెడ్డి, గర్దాసు విక్రం, బడుగు రఘు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయండి

- ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి



శాలిగౌరారం : తిరుమలరాయినిగూడెంలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి

శాలిగౌరారం, నవంబర్ 26 : బీఆర్ఆస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జరిగిన అభివృద్ధిని చూసి ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిరుమలరాయినిగూడెంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పడాల సత్తయ్య, సయ్యద్ యూసుబ్, పడాల అంతయ్య, కర్రె సైదులు, గుండ్ల వెంకన్న, టేకుల నవీన్, కూరం వెంకన్న పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిరుమర్తిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

నకిరేకల్, నవంబర్ 26 : అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ శ్రేణులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాయి. నకిరేకల్ మండలం పాలెం, అర్ధవారిగూడెంలలో సర్పంచ్ ఏకుల కవితావిజయ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు తేజ్‌కుమార్ పాల్గొన్నారు.



నకిరేకల్ : పాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



కట్టంగూర్ : అంబేద్కర్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



నార్కట్‌పల్లి : వెంకటేశ్వర్ల బావి ఐకేపీ కేంద్రం వద్ద నమూనా బ్యాలెట్ చూపించి ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కట్టంగూర్ : మండలంలోని ఈదులూరు. కల్మెర, మునుకుంట్ల, కట్టంగూర్, అంబేద్కర్‌నగర్ గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ప్రజల వద్దకు వెళ్లి చిరుమర్తి లింగయ్యకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. నాయకులు మేకల రమేశ్, మేడి రాములు, మునుగోటి ఉత్తరయ్య, మేకల చిన ఇద్దయ్య, మాతంగి యాదయ్య, మేకల శివ, మేడి వెంకన్న పాల్గొన్నారు.



కేతేపల్లి : గుడివాడలో నమూనా బ్యాలెట్‌తో ప్రచారం చేస్తున్న సర్పంచ్ శ్రవణ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు



రామన్నపేటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నార్కట్‌పల్లి : మండలంలోని వెంకటేశ్వర్లబావిలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మేడి స్వామి ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఐకేపీ కేంద్రం వద్ద రైతుల కు నమూనా బ్యాలెట్ చూపించి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో వట్టి నర్సిరెడ్డి, మురళి, కటికం శ్రీనివాస్ రెడ్డి, వరికుప్పల చంద్రయ్య, రమేశ్, పర్వతం బుచ్చయ్య, ప్రభు, ఉపేందర్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలవ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచార కార్యక్రమంను నిర్వహించారు. కార్యక్రమంలో మైనార్టీసెల్ మండలాధ్యక్షుడు మిర్జాఇనాయత్ బేగ్, మండల ఉపాధ్యక్షుడు మిర్జా అస్లంబేగ్, కల్లూరి నరేశ్, బాసాని రాజు, అనిల్, సాయి, రామ్‌చంద్ర, సత్తి ఉన్నారు.

కేతేపల్లి : మండలంలోని గుడివాడ గ్రామంలో సర్పంచ్ కట్ట శ్రవణ్‌కుమార్ ఆదివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, పాల్గొన్నారు.